మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నేటి నుంచే నామినేషన్లు



రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

- పకడ్బందీ ఏర్పాట్లు చేయండి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 02 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ ఆదేశించారు. గురువారం ఆయన దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధృవపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించాల్సిన నియమ, నిబంధనలు, హెల్ప్‌డెస్క్, ఆన్‌లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. నామినేషన్లపై నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అన్ని విషయాలను వివరించింది? లేనిది అడిగి తెలుసుకున్నారు. అంతేకాక నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులు, ప్రతిపాదకులు, ఇతరుల కోసం సౌకర్యాలు, త్రాగునీరు, కుర్చీలు, టెంట్ ఇతర ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలని, అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆర్‌ఓ గదితో పాటు, హెల్ప్‌డెస్క్, సమావేశం గది, సహాయ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గదిని, రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దేవరకద్ర రిటర్నింగ్ అధికారితో పాటు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్‌అధికారి, దేవరకద్ర తహసిల్దార్ బ్రహ్మంగౌడ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

- భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**చిన్నచింతకుంట, నవంబరు 02 ప్రభాతవార్త:** శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవినాయక్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 14 నుండి 29 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం ఆయన మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఇదివరకే జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను వివిధ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆయా కమిటీలకు కేటాయించిన విధులను తుచ తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన రోజులలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పనిచేసే విధంగా షిఫ్ట్ పద్ధతిలో సిబ్బందిని నియమించాలని, ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని ఆదేశించారు. ఉత్సవాలు నిర్వహించినన్ని రోజులు తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అవసరమైతే పారిశుద్ధ్య నిర్వహణ కోసం పక్కగ్రామాలు, మున్సిపాలిటీ నుంచి సిబ్బందిని నియమించాలని చెప్పారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, భక్తుల స్నానం కోసం షవర్లు ఏర్పాటు చేయాల్సిందిగా పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అలాగే బ్రహ్మోత్సవాలలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రథమ చికిత్సతో పాటు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని ప్రాంతాల నుండి తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించగా, బ్రహ్మోత్సవాలు నిర్వహించే ఆవరణలో వాహనాల పార్కింగ్, బారికేడింగ్, సైన్ బోర్డుల వంటివి సరిగా నిర్వహించాలని, రహదారులు



బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పాడైనచోటమరమ్మతులు చేయించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలపై మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలతో పాటు అన్ని జిల్లాల ప్రజలు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని డిపిఆర్‌ఓను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో మద్యం అరికట్టడంలో భాగంగా ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక బృందాలను నియమించాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీ రాములు, స్థానిక సంస్థల ఇంఛార్జి, అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, దేవస్థాన ఛైర్మన్‌ప్రతాపరెడ్డి, మిషన్‌భగీరథ మహబూబ్‌నగర్, వనపర్తి ఎస్‌ఈలు వెంకటరమణ, జగన్‌మోహన్, ఈఈలుపుల్లారెడ్డి, మెగారెడ్డి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.కృష్ణ, ఆర్టీసి ఆర్‌ఎం శ్రీదేవి, డిపిఓ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరెందర్‌రెడ్డి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధునేశ్వర్‌రెడ్డి, చిన్నచింతకుంట మండల స్పెషల్ ఆఫీసర్ డివైఎస్‌ఓ శ్రీనివాస్, ఎక్సైజ్ సిఐ వీరారెడ్డితదితరులు వారిశాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై వారి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. సమావేశానికిఆర్డీఓ అనిల్‌కుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధికారులు హాజరయ్యారు.



కురుమూర్తిస్వామిని దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్ రవినాయక్



స్వామివారి పాదుకలను దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్

## ఒక్క రూపాయి సాయమైన చేసిండ్రా...

కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశం ఇస్తే రైతుకు చేసిందేమి లేదు : కోటకదిర ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 02 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వాలు సమీకరణలో 11 సార్లు అధికారంలో ఉన్నారని వారి పాలనలో రైతులకు కనీసం ఒక్క రూపాయి అయినా సాయం చేసిండ్రా అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుబంధు ద్వారా ఇప్పటికే 11 సార్లు పంటసాయం అందించామని తెలిపారు. రైతుబంధు, రైతుభీమాతో ధీమా కల్పించామన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఓబులాయపల్లి తండా, ఓబులాయపల్లి, కోటకదిర గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు రైతుబంధు పథకం ద్వారా పాతశాలయం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆరోపించారని మంత్రి విమర్శించారు. రైతుబంధును కేవలం నెల రోజులు మాత్రం ఆపగలరని ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏడాదికి ఎకరానికి రూ. 16 వేల రైతుబంధు సాయం అందిస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని, వలసలను శాశ్వతంగా నివారిస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, ఎంపిపి సుధాశ్రీ, జడ్పీటిసి వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి అనిత, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ రమ్య, నాయకులు రవిందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 02 ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీ శుక్రవారం నుంచినాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు పకడ్బందిగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. లాంఛనప్రాయ ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ నవంబర్ 3న తెలంగాణ శాసనసభ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ రాష్ట్ర ఎన ఇనకల కమిషన్ విడుదల చేసిన వెంటనే ఆర్‌ఓ కార్యాలయాల్లో నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి ప్రతి రోజు నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు సీసీ కెమెరాలతో పాటు వీడియో కెమెరాలతో చిత్రీకరిస్తున్నామన్నారు. ఆర్‌ఓ కార్యాలయం బయట, లోపల కూడా సమయ నిబంధనల కోసం ఎలక్ట్రానిక్ వాచ్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్లు స్వీకరించే మొదటి రోజు నుంచి ప్రక్రియ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా ఆర్‌ఓ కార్యాలయాల పరిధిలో ట్రాఫిక్ అంక్షలు అమలులో ఉంటాయన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గుర్తించిన 309 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతన మరియు మార్పులు, చేర్పుల ద్వారా నమోదు చేసుకున్న నూతన ఓటర్లకు 74వేలకు పైగా ఓటర్ ఐడెంటీ కార్డులను పంపిణీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఎనిన్కల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు హాజరయ్యేందుకు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలే నా శ్వాస..

- కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా దక్కదు...
- ఆడపడుచు ఆత్మగౌరవాన్ని చాటి చెబుతా
- కారు జోరుతో హస్తం అతాలకుతలం..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు



**అచ్చంపేట, నవంబర్ 02 ప్రభాతవార్త:** పల్లె పల్లెన తెలంగాణ నానుడిని వినిపించిన నాటి నుంచి నేటి వరకు ఆదరాభిమానంతో గుండెల్లో దాచుకున్న నల్లమల్ల ప్రజలే నా శ్వాస, నా ఊపిరి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు పేర్కొన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం, ఎన్నికల సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. 9 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో మెలుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కదని ఆయన హితవు పలికారు. కారు జోరుతో హస్తం అతాలకుతలమవుతుందని, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎంతో పట్టుదలతో 3వ సారి ఎన్ని కల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించేందుకు నా తల్లులు, చెల్లెల్లు ఆశీర్వదిస్తున్నారని ఆయన అన్నారు. గెల్వలాంబ మాత ఆశీర్వాదమే నాకు కొండంత అండ అని, అమ్మ ఆశీర్వాదంతో విజయఢంకా మోగిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని దోచుకునేందుకు వచ్చిన దళారులను కటకటాల పాలు చేశామని, పెత్తందారులకు కడుపు కాలిన, పేదలకు జరుగుతున్న పోరులో విజయం ప్రజల వైపే ఉంటుందని ఆయన అన్నారు. ప్రచారానికి గ్రామాల్లోకి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దాడులకు పాల్పడుతూ హత్య రాజకీయాలకు తెర లేపుతున్నారని, ప్రజాస్వామ్యంలో దాడులు, దౌర్జన్యాలకు తావు లేదని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ మత రాజకీయాలను చేస్తూ ప్రశాంతంగా ఉన్న పల్లెలను అగ్నిగుండంగా మారుస్తూ కారు చిచ్చులు పెడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. కుల రాజకీయాలు చేసి పూటకో కేసులు నమోదు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, 9 సంవత్సరాల పాలనలో ఒక్కరిపై కూడా అట్రాసిటీ కేసులు పెట్టించలేదని ఆయన పేర్కొన్నారు. 400 ఎకరాల్లో ఫ్యాక్టరీని నిర్మించి వంగూరు మండలాన్ని ఐటీ హబ్‌గా ఏర్పాటు చేస్తున్నానని, ఆడ పడుచుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకే మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించామని ఆయన గుర్తు చేశారు. డిసెంబర్ 03న విజయఢంకా మోగించి కాంగ్రెస్, బీజేపీల భరతం పడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, నరేందర్‌రావు, నాయకులుఆనంద్‌రెడ్డి, అంకూసురేందర్, నర్సింహ్మారెడ్డి, బాలస్వామి గౌడ్, నిరంజన్, మురళి, వెంకటేశ్వర్‌రావు, పుల్లయ్యయాదవ్, హరినాథ్, నరేందర్ గౌడ్, అంజన్‌రెడ్డి, భాస్కర్‌రావు, రాజేందర్‌రెడ్డి, నాగేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

## రాష్ట్రంలో మార్పు వస్తే ప్రజల జీవితాల్లో వెలుగు వస్తుంది

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్‌లోకి నిరంతరంగా చేరికలు

**కల్వకుర్తి, నవంబర్ 02, ప్రభాతవార్త:** ప్రచారంలో నిరుద్యోగుల, ప్రజల కష్టాలు వింటుంటే కన్నీళ్లు వస్తున్నాయని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ కార్యకర్తల సమూహంతో పల్లె పల్లెన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీంలను వివరిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. గురువారం కల్వకుర్తి మండలం వేపూర్, బెక్కర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి ఆగమైందని, విద్య, వైద్యానికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్నారే తప్ప రాష్ట్ర, ప్రజల అభివృద్ధికి ఏ మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చేర్చి రాష్ట్ర ప్రజలను దౌర్భగ్య స్థితికి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెల మహిళలకు రూ.2500లు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఎకరాకు రూ.15వేలు, కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500ల బోనస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు, విద్యార్థులకు రూ.5లక్షల విద్య భరోసా, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, కల్లు గీత, నేత కార్మికులకు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4వేల పెన్షన్, పేదలకు రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకం అందిస్తామన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కసిరెడ్డి ఆహ్వానించారు. అంతకు ముందు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

## నాగం మార్గదర్శకంలో పనిచేస్తా

- కాంగ్రెస్ పార్టీలో నాగంకు అవమానం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో ప్రజా ప్రతినిధిగా సేవలందించిన నాగం జనార్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో అవమానం జరిగిందని, రోజుకో పూట మారే నాయకులకు టికెట్ కేటాయించి నాగంకు అన్యాయం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నాగం జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా నాగం జనార్ధన్‌ఎడ్డితో కలిసి మర్రి జనార్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డికి హృదయ పూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని, బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొని రావడానికి నాగం మార్గదర్శకంలో పనిచేస్తానని, 90 శాతం మంది నాగం జనార్ధన్‌రెడ్డి వద్ద ఎదిగిన నాయకులేనని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్‌ను వదిలి ఎప్పుడో రావాల్సి ఉండగా ఆలస్యంగా అయినా బీఆర్ఎస్‌లో చేరడం శుభసూచికమని, నాగం ఒక ప్రాంతానికి చెందిన నాయకుడు కాదని, రాష్ట్ర ఉద్యమం చేసిన సుదీర్ఘఅనుభవం ఉందని, నెల రోజుల్లో కష్టపడి బీఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

**మర్రి గెలుపుకు నాంది : బీఆర్ఎస్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి గెలుపుకు నాంది అని బీఆర్ఎస్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రికల్ నుంచి నాగర్‌కర్నూల్ వరకు ఘన స్వాగతం లభించిందని, 1983 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ఓటు వేశారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల మేలు మరిచిపోలేనని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ గత 30 ఏండ్ల నుంచి ఉనికి కోల్పోయిందని, అలాంటి పార్టీని బిజినేపల్లి సమావేశంతో నిలబెట్టానని, కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్సీగా సేవ చేయవచ్చు, టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మారింది. బీఆర్ఎస్ పేరిట తప్పుడు రాజీనామా చేశారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పదవి కోసం కోట్లాడి రాజీనామా ఆమోదించుకున్నారని, ఎన్ని ఓట్లు, ఎంత మంది జనాభా రాజేష్‌రెడ్డికి తెలియదని, అలాంటి రాజేష్‌రెడ్డి ఎలా పోటీ చేస్తారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలపించి నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస జెండాను ఎగురవేస్తామని, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. సమావేశంలో నాయకులు తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగం, మర్రి

## బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు..

- కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం : జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్2, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌ను ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందని జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం జడ్చర్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్చర్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ వార్డు సభ్యుడు గుండు చంద్రమౌళి, జగదీశ్వరాచారితోపాటు పలువురు నాయకులు, అదేవిధంగా జడ్చర్ల మండలం ముదిరెడ్డిపల్లికి చెందిన 50మంది నాయకులు, కిష్టారం , పోలెపల్లి, నాయకులు, తంగెళ్లపల్లికి చెందిన సుమారు 70మంది ఊర్కొండకు చెందిన 20మంది నాయకులు అనిరుధ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మహిళలు అందచేయనున్న పథకాలను వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ.500కే సిలిండర్ నెలకురూ.2500ప్రతిగృహిణిఖాతాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు.

## బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడాలి

- ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు మోహన్‌కుమార్
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్2, ప్రభాతవార్త:** బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు మోహన్‌కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గురు వారం మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీ పథకాలతోనే హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, తెలంగాణలోనూ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్యారంటీ పథకాలను గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ.500కే సిలిండర్ నెలకు రూ.2500 ప్రతి గృహిణి ఖాతాలో జమ చేయడమే కాకుండా ఎన్నో పథకాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, బురుజు సుధాకర్‌రెడ్డి, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రి, బెక్కరి అనిత, లింగంనాయక్, నర్సింహారెడ్డి, అవేజ్, హక్, రమేశ్, రాఘవేందర్‌రాజు, పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

● మక్తల్ టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత, నవంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకె ళుతుందని, అలాగే ముఖ్యమంత్రి సహకారంతో మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అభివృద్ధి ప్రదాతకు పట్టం కట్టాలని మక్తల్ టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సాయి పంక్షన్‌హాల్ లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వెళ్లాయని ప్రతిపక్ష నాయకులు ఎన్ని ప్రలో భాలు పెట్టిన ప్రజలు టిఆర్ఎస్ వైపు ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినఆర్ గ్యారంటీలకు వ్యారెంటీ లేదని ప్రజలు అలాంటి మాటలను నమ్మి మోసపోకండి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 2 శాతం ఉన్న ఓట్లు పార్టీ అధికారంలో కొస్తానని చెప్పడం విడ్డూరంగా ఉంద ని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్నికల సీజన్ పార్టీలని అలాంటి పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. మక్తల్ నియోజక వర్గం ప్రజలు మళ్లీ నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్, ఎంపీపీబంగారుశ్రీనివాసులు, మాజీ ఎంపీపీ, శ్రీధర్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, ఆత్మకూరు టిఆర్ ఎస్అధ్యక్షులురవికుమార్‌యాదవ్, వీరితోపాటు ఆయా గ్రామాల సర్పంచు లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**మక్తల్, నవంబరు 02 ప్రభాతవార్త:** ఎస్టీ వాడకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు నూతనంగా పార్టీలో చేరాలనుకున్న నాయకులు వాకిటి శ్రీహరి అభిమానులు దాదాపుగా 200ల మంది ఎస్టీ కాలనీలో వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పార్టీలో చేరారు. వారందరికి పార్టీ కందు వాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా జరుగుతున్నాయి. ప్రజా సమస్యలు పరిష్కరించడం కొరకు మీ బిడ్డ ముందుకు వస్తున్నాడని దయచేసి మీ అందరి ఆదరాభిమానాలతో హస్తం గుర్తుపై ఓటువేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పార్టీలోకి వచ్చిన వారందరితో ప్రార్థించారు. పార్టీలోకి వచ్చిన వారిలో సింగిల్‌విండో సభ్యుడు బాలప్ప, నీటి తీరువా సంఘం సభ్యులు రామన్న, నాగరాజ్, సౌరప్ప, హన్మంతు, వందలాది మంది మహిళలు అదేవిధంగా పలు గ్రామాల నుంచి పెదనద ఎత్తు పార్టీ కార్యాలయానికి చేరుకుని అక్కడ శ్రీహరి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**నవాబ్‌పేట, నవంబరు 02 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కమ్మరి శ్రీనివా సులు, కాకర్లపహాడ్ గ్రామ అధ్యక్షుడు గొర్ల నర్సింహ, మాజీ స్కూల్ ఛైర్మన్ దండు యాదయ్య, వార్డు మెంబర్ సత్యం, పాశం రమేష్‌తో పాటు 20 మందిముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి బీటలు పడ్డట్లు అయింది. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరి న వారందరికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడారు.

## బీజేపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 02 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన అంజయ్య గత సంవత్సరం క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, నియోజకవర్గ ఇన్‌చార్జి యెన్నం శేఖర్‌రెడ్డిలు ఇచ్చిన హామీ మేరకు గురువారం మండల పార్టీ అధ్యక్షులు యెన్నం విజయేందర్‌రెడ్డితో కలిసి శేఖర్‌రెడ్డి మృతుడి భార్యకు రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అందించిన ఆర్థిక సహాయం పోసా ఫీస్‌లో డిపాజిట్ చేయడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం మృతుడి కుమార్తె విద్యాభ్యాసానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు అందోజు శ్రీనివాసాచారి, గుద్దటి రామస్వామి, జంగయ్యయాదవ్, కాసోజు పాండు, గెల్వయ్య, పెద్దయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కల్వకుర్తి, నవంబర్ 02, ప్రభాతవార్త:** కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం ఆయన సతీమణి కసిరెడ్డి మాధ వి మరియు వారి సోదరి రామేశ్వరమ్మ, కుటుంబ సభ్యులు తలకొండపల్లి మండలం ఖానాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి కాంగ్రె స్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాధవిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికై ఎనలేని కృషి చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిలిచి ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కసిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.



# నేడు విద్యార్థులకు సామర్థ్యాల పరీక్షలు

- భూత్పూర్ మండలంలో ఎంపిక చేసిన 32 పాఠశాలల్లో పరీక్షలు

**భూత్పూర్, నవంబర్2, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిన ప్రతిభా సామ ర్థ్యాలను వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో శుక్రవారం 3,6,9వ తరగతులు చదివే విద్యార్థులకు సామర్థ్యపు పరీక్షలు నిర్వహించనుంది. ఇందులో భాగం గానే భూత్పూర్ మండలం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికో న్నత, ఉన్నత పాఠశాలల నుంచి 32పాఠశాలలను ఎంపిక చేసి సామర్థ్య పు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం రాష్ట్ర పాఠ శాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ పరీక్షల నిర్వ హణకు అన్ని ఏర్పాట్లు చేసింది. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ ఉపాధ్యా యులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, డైట్, యూనివర్సిటీ విద్యార్థులకు తగిన తర్ఫీదును ఇచ్చింది. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో ఉదయం పదిన్నర గంటల నుంచి 12గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగానే భూత్పూర్ మండలంలోని ఎంపిక చేసిన 32పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు గురువారం మధ్యాహ్నం ఎమ్మార్సీ భవన్‌లో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.. ప్రభుత్వ పాఠ శాలలతో పాటుప్రభుత్వ గుర్తింపు పొందిన ఆరు(న్యూ ఎరా హైస్కూల్ (భూత్పూర్), సాహితీ కాన్సెప్ట్ స్కూల్(భూత్పూర్), శ్రీసరస్వతీ విద్యా మందిర్(తాటికొండ), మదర్ థెరిస్సా స్కూల్(కరివెన), దయానంద విద్యా మందిర్(అమిస్తాపూర్), విద్యాభారతి పాఠశాల(అన్నాసాగర్) పాఠశాలలు ఎంపికయ్యాయి. మూడో తరగతి విద్యార్థులకు అరవై నిమిషాలు, ఆరో



పరీక్షల నిర్వహణపై హెచ్‌ఎంలకు అవగాహన కల్పిస్తున్న కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

తరగతి విద్యార్థులకు 75నిమిషాలు, తొమ్మిదో తరగతి చదివే విద్యార్థు లకు 90నిమిషాల పాటు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మార్సీ భవన్‌లో ఏర్పాటు చేసిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మరో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ రంగయ్యలు సమావేశానికి హాజరైన ఎంపిక చేసిన పాఠ శాలల హెచ్ఎం, కరస్పాండెంట్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్సీలు ఇక్రమ్, ఠాగూర్, నాగేంద్ర, భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఆనందమ్మ, వెల్కిచర్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లావణ్య, మద్దిగట్ల యుపి ఎస్ హెచ్ఎం సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్‌తో పాటు ఎంపిక చేసిన ప్రభుత్వ పీఎస్, యుపిఎస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేద్దాం.. గెలుపు మనదే



మాట్లాడుతున్న సీతాదయాకర్‌రెడ్డి

**కార్యకర్తల సమావేశంలో కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి**

**మక్తల్, నవంబరు 02 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో కాంగ్రెస్ అధిష్టా నం నిర్ణయించిన వాటికి శ్రీహరి అభ్యర్థిత్వాన్ని మనమందరం కలిసి కట్టుగా ఉండి గెలిపించుకుందామని కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో టికెట్ల కొరకు పోటీ పడడం సహజం. కాని అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తే వారికి కట్టుబడి ఉండి గెలిపించడం కొరకు ప్రయత్నించడం మన బాధ్యత అని కార్యకర్తల సమావేశంలో అన్నారు. నియోజకవర్గం నుంచి కొత్తకోట దయాకర్‌రెడ్డి కుటుంబంపై ఉన్న అభిమానంతో నేడు ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్ర మానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడుతూ పాత, కొత్త తేడా లేకుండా అందరి కలిసి మక్తల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని సమన్వయంతో అందరూ పని చేయాలని ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను నేరుగా సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తానని అందరూ తనకు సమానమేనని తనపై నమ్మకముంచి సీతా దయాకర్‌రెడ్డి ఇంత పెద్దఎత్తున కార్యకర్తలను సమావేశపరిచి తన గొప్ప నిర్ణయాన్ని చాటుకోవడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రజలకెంతో మేలు

**వెల్దండ, నవంబర్ 02 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధి లోని గానుగట్టుతాండలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు గురు వారం సర్పంచ్‌పత్యానాయక్ ఆధ్వర్యంలో 60మంది నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం అన్ని విధాలుగా కృషి చేయాలని, రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలు పు ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతి లాల్‌నాయక్, సంజీవ్‌కుమార్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, నాయకులు చెర్క రాజశేఖర్, భీముడు, గోపాల్, రవీందర్, రమేష్, హరికిషన్, శ్రీనివాస్, మల్లేష్, గోపాల్‌నాయక్, చంద్యా తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో కసిరెడ్డి నారాయణరెడ్డి

# ప్రచారంలో జోరు పెంచిన బీఆర్ఎస్, కాంగ్రెస్

## -నేటి నుంచి నామినేషన్లు

**భూత్పూర్, నవంబర్2, ప్రభాతవార్త:** మరో 27రోజుల్లో జరిగే ఎన్నికల కోసం ఆయా పార్టీల ప్రచారాలు భూత్పూర్ మండలంలో జోరందుకు న్నాయి. ఇంకా నామినేషన్లు వేయకుండానే దేవరకద్ర అసెంబ్లీ నియోజక వర్గానికి అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు మాత్రమే తమ అభ్యర్థుల్ని ప్రకటించగా, బీజేపీ మాత్రం ఇదమిత్తంగా తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డిని మూడో సారి ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పదిరోజుల క్రిత మే ప్రకటించారు. కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి(జీఎంఆర్)ని ప్రకటించింది. అయితే ఈ స్థానం నుంచి ఎంతో కాలంగా ఆశలు పెట్టుకున్న పార్టీ సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ తనకు సీటు కేటాయించకపోవడంపై అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. రెబల్, ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు తన అనుచరవర్గంకాటంపై వత్తిడి తెస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక వేళ కాటం కాంగ్రెస్ రెబల్‌గా రంగంలో దిగితే కాంగ్రెస్ ఓట్లు చీలే ఆవ కాశం లేకపోలేదని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా బరిలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గడచిన వారం పది రోజులుగా భూత్పూర్ మండలం లోని ప్రతి పల్లె, గ్రామం, తండాలలో ప్రచార వాహనం ద్వారా విస్తృతం గా పర్యటిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల భర్తకు మద్దతుగా నియోజకవర్గంలోని పలు తండాలు, గ్రామా లలో తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ ఐదు, ఆరో వార్డు లలో ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల వార్డుల మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ముడా డైరెక్టర్ మూస సాయిలు, కో ఆప్షన్ సభ్యు లు జాకీర్, అజీజ్, సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ అశోక్‌గౌడ్‌తో పాటు అమిస్తాపూర్ బీఆర్ఎస్ నాయ కులు ఆరో వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, మూస బాలస్వామి, ఆగిరి సత్యం, ఆగిరి వెంకటేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆరో వార్డులో ఘనం గా మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పార్టీ ప్రధాన కార్యదర్శి తూము జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్య కర్తలు ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పరస్పరం స్వీట్లు పంచిపెట్టారు.



అమిస్తాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

# సీఎం కెసిఆర్ హ్యాట్రిక్ ఖాయం

● గువ్వల బాలరాజు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి

**ఉప్పునుంతల, నవంబరు 02 ప్రభాతవార్త:** సీఎం కెసిఆర్ హ్యాట్రిక్ ఖాయమని, అచ్చంపేట ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజును గెలిపించు కోవాలని అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి పిలుపుని చ్చారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల బిసి (తూర్పు) కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలకు మేనిఫెస్టోలోని హామీ లను అవగాహన కల్పించారు. ఎమ్మెల్యేగా అచ్చంపేటకు చేపట్టిన అభి వృద్ధి చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మరోసారి ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజును గెలిపించుకుంటే మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని వివరించారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలిపించాలని మండలంలోని రాయిచేడ్, కంసాన్‌పల్లి, పెనిమిళ్ల, వెల్టూరు గ్రామాలలో విస్తృతంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మేడమోని శ్రీనివా సులు, ఎల్లయ్య యాదవ్, చిన్నజంగయ్య, సిహెచ్ మల్లయ్య, పరశురాం, సిహెచ్‌రాజు, గణేష్, పోతురాజు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్





అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**మక్తల్, నవంబరు 02 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్య ర్థుల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అద నపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. గురువారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగే నామినేషన్ల ప్రక్రియ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అందరు ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండి అభ్యర్థుల నామినేషన్ పరిశీలన, తదితర కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండి నామినేషన్లు తీసుకోవాలన్నారు. ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు జరిగే నామినే షన్ల కార్యక్రమంలో అందరూ హాజరై సిద్ధంగా ఉండాలన్నారు. సమావే శంలో తహసిల్దార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, నవంబర్ 02 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్య మైందని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర పుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీని వాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న ప్రతి మహిళా, యువకులు, వృద్ధులు ఖచ్చి తంగా బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి హ్యాట్రిక్ సాధనకు కృషి చేస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదమే నాగెలుపుకు నాంది పలుకు తుందని ఆయనఅన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాములమ్మ, ఉప సర్పంచ్ నిరంజన్, వెంకటయ్య, మల్లయ్య, దేవేందర్, ఆనంద్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చెక్‌డ్యాం తొలగించాలంటూ కలెక్టర్‌కు వినతి



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, నవంబరు 02 ప్రభాతవార్త :** మండల కేంద్రం సమీ పంలోని ఊకచెట్టు వాగులో బ్రిడ్జి కింద నిర్మించిన చెక్‌డ్యామ్ లో నీటినిల్వ కారణంగా ప్రజలు అనారోగ్యాల పాల వుతున్నారని వెంటనే చెక్ డ్యాం తొలగించేలా చర్యలు తీసుకోవాలని గురువారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ రవికుమార్ రాగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, మండల అధ్యక్షులు దశరథ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. చెక్ డ్యామ్‌లో నీటి నిల్వ కారణంగా పందులు, కుక్కలు చనిపోతే నిల్వ నీటిలోనే వేస్తున్నారని తద్వారా నీళ్లు కలుషితం కాగా ఆ నీళ్లను తాగలేక గ్రామ ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామం చివరలో నిర్మించాల్సిన చెక్ డ్యామ్‌ను గ్రామం అంచున నిర్మించడంతో మురుగునీరు, చెత్తాచెదారం వాగు నీటిలో కలిసిపోతున్నాయని ఒకసారి చెక్‌డ్యామ్‌ను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోరగా మరల చూస్తామని బిజెపి నేతలకు కలెక్టర్ సూచించారు. చెక్‌డ్యాం వల్ల మండల కేంద్ర ప్రజలు పడు తున్న ఇబ్బందులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని వెంటనే అధికారులు చెక్‌డ్యామ్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజె పి నేతలు హెచ్చరించారు. వార్డు సభ్యులు దశరథ్, నాయకులు లంకల రవి, దేవన్న, బాలచందర్, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మూసాపేట, నవంబరు02 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఆల సమక్షంలో తుంకి పూర్ గ్రామానికి చెందిన యువకులు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అన్నాసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మూసాపేట మండలం తుంకి ల్‌పూర్ గ్రామానికి చెందిన హరనాథ్, నర్సింహ, బొంగు శివకుమార్, సతీష్, రాజు, చిన్న నాగన్న, సరేష్, నర్సింహ, మహేష్‌తో పాటు 100 మంది కాంగ్రెస్, బిజెపి యూత్ కార్యకర్తలు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ట్లు వారు అన్నారు. కారు గుర్తు పార్టీ వైపే మేమంతా ఉంటాం అంటూ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహ యాదవ్, మండల కో ఆప్షన్ ఎండి జమీర్, తుంకిల్‌పూర్ సర్పంచ్ లక్ష్మణ్, తుంకిల్‌పూర్ గ్రామానికి చెందిన యువకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్ లక్ష్మికి డాక్టరేట్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 02 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హిస్టరీ లెక్చరర్ తిప్పర్తి లక్ష్మి డాక్టరేట్ పట్టా సాధించారు. ఓయూ 83వ స్నాతకోత్సవంలో భాగంగా ఠాగూర్ ఆడి టోరియంలో గవర్నర్ తమిళిసై ఉస్మానియా విశ్వ విద్యా లయం వీసీ రవీందర్ చేతుల మీదుగా ఈ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జోగిని వ్యవస్థపై ప్రొపెసర్‌రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. నిజామాబాద్ జిల్లా రాయకూర్ గ్రామానికి చెందిన నిరుపేద అబ్బయ్య, గంగవ్వ కూతురైన లక్ష్మి కష్టాలను దాటి కుగ్రామం నుంచి ఓయూలో పీజీ, పీహెచ్‌డీ అభ్య సించారు. తాను చిన్నప్పుడుచూసిన జోగినిల దుస్థితిని సమాజానికి తెలియజ సేందుకు ఈ అంశాన్ని పరిశోధించానని తెలిపారు. తెలంగాణ, ఏపీలో ఇప్ప టి వరకు ఎవరు పరిశోధించలేదన్నారు. లక్ష్మి చేసిన పరిశోధనకు గవర్నర్, వీసీచేతుల మీదుగా పట్టా పొందడం విశేషం. లక్ష్మి డాక్టరేట్ పట్టా పొందడం పట్లకళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు లక్ష్మినిఅభినందించారు. ఈ సందర్భం గా లక్ష్మి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డం కాదన్నారు. కష్టాలను అధిగమించి ఇష్టపడిత చదివితే అత్యున్నత శిఖరాలకు చేరుకోవచ్చునన్నారు.

# రాజరిక పాలనకు చరమగీతం పాడుదాం..!

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబర్ 02, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష రెడ్డి ఎద్దేవా చేశారు. తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో, తెల్కపల్లి మండలం కార్వంగ గ్రామాల్లో ప్రజా చైతన్యయాత్రను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయంలోనే సీసీ రోడ్లు, మసీద్, బీసీ కమ్యూనిటీ హాల్, ట్రాన్స్ ఫార్మర్స్, ఇందిరమ్మ ఇండ్లు, చెక్ డ్యాంల వంటి అభివృద్ధి పనులను చేపట్టారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న 30 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సతీమణి డాక్టర్ సరిత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలువాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

**● అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ**

**ఉప్పునుంతల,నవంబరు 02 ప్రభాతవార్త:** అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. వంశీ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని లతీపూర్, అయ్యవారిపల్లి, తిప్పాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులు పంపిణ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్యారంటీ కార్డుతో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా.చిక్కుడు అనురాధ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాపరెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ ఊర్మిళ యాదవరెడ్డి, అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్ సునిత, తెలంగాణ ఉద్యమ నాయకులు,సీనియర్ న్యాయవాదిగంగాపురంరాజేందర్, కొయ్యల శ్రీనివాసులు,కాలువ గోవర్ధన్‌రెడ్డి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, దాసర్లపల్లి నరసింహారెడ్డి, సదగోడు తిరుపతిరెడ్డి, తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు లక్ష్మిపతి, జగన్,జంగయ్య,రమేష్, ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి, జగత్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో డా. వంశీకృష్ణ సమక్షంలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అయ్యవారిపల్లి, తిప్పాపూర్ గ్రామానికి చెందిన వారు పలువురు మండల కాంగ్రెస్ బృందం ఆధ్వర్యంలో సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతోవారికి పార్టీకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



లత్తిపూర్‌లో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.వంశీకృష్ణ



పార్టీలో చేరిన వారితో సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ

## మాజీ మంత్రికి ఘన స్వాగతం



నాగం జనార్ధన్‌రెడ్డికి స్వాగతం పలికి సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 02 ప్రభాతవార్త:** ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరి నాగర్‌కర్నూల్‌కు విచ్చేస్తున్న సందర్భంగా మాజీ మంత్రి వర్యులునాగం జనార్ధన్‌రెడ్డికి తిమ్మాజిపేట మండలంలోని మరికల్ దగ్గర ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అక్కడి నుంచి బయలుదేరి వట్టెం శ్రీవెంకటేశ్వరస్వామి వారిదేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాగతం పలికిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ జక్కరఘునందన్‌రెడ్డి,రాష్ట్రకార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**వీపనగండ్ల,నవంబర్ 2,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని బొల్లారం గ్రామంలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని.మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కథలప్ప పరిశీలించడం జరిగింది.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు జరిగే అభ్యసన సామర్థ్యాల పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ కృష్ణ పాల్గొన్నారు.

## నర్సిరీ,అంగన్వాడీ సెంటర్లను పరిశీలించిన ఎంపీడీవో



అంగన్వాడి సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో కథలప్ప

**వీపనగండ్ల,నవంబర్ 2,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కొర్లకుంట గ్రామంలో ఉన్న మొక్కల నర్సరీని ఎంపీడీవో కథలప్ప పరిశీలించడం జరిగింది.నర్సరీలో మొక్కల పెంపకం కోసం కావలసిన మట్టిని సేకరించడం జరిగిందని తెలిపారు.బ్యాక్ ఫీలింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని అక్కడున్న సిబ్బందికి చెప్పడం జరిగింది.ఎన్నిక పోలింగ్ స్టేషన్లలో మంచినీరు,విద్యుత్ సౌకర్యం,మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు.అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించి విద్యార్థుల యొక్క ఆదర్శశాతాన్ని,విద్యార్థులకుఅందించేఆహారాన్ని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్‌లో చేరిన టిడిపి కార్యకర్తలు

**ఉట్కూర్,నవంబరు 02 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉప్పూరు మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి సహకారంతో దాదాపు 50 మంది కార్యకర్తలు, వార్డు మెంబర్ భాస్కర్, అధ్యక్షుడు నారాయణ, అశోక్, ప్రశాంత్, రాజేష్, ఆంజనేయులు, నరసింహ కొంత మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

# వట్టె వెంకన్నను దర్శించుకున్న నాగం, మర్రి

**బిజినేపల్లి,నవంబరు 02 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరి నాగర్‌కర్నూల్‌కు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డికి బిజినేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలను గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయ ఢంకా మోగించడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునాథన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజుగౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి,ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఆయాగ్రామాలసర్పంచ్‌లు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్‌కార్యకర్తలు పాల్గొన్నారు.



వట్టెం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి నాగం, ఎమ్మెల్యే మర్రి

# జన సందోహమైన జంగంపల్లి

**● పూడూర్ ఎర్రవల్లి, జంగంపల్లి, పుటాన్‌పల్లి గ్రామాలలో గ్రామస్తులు పెద్ద ఎత్తున సరితమ్మ స్వాగతం పలికారు..**

**● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం : కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ**

**గద్వాల ప్రతినిధి,నవంబర్2,ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోని పూడూర, ఎర్రవల్లి,జంగంపల్లి,పుటాన్ పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ..గత అయిదేళ్లుగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలకుల ముఖం చూసి ప్రజలు విసిగిపోయారని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చారంటే తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు.ఇచ్చిన హామీలె నెరవేర్చకుండా ప్రభుత్వం పచ్చి మోసం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు.కెసిఆర్ పాలనలో దగా,అవినీతి,కుటుంబ రాజకీయాలు చేస్తూ కుంభకోణలు,నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు.గద్వాల నియోజకవర్గంలో ఒకే కుటుంబ పాలనరాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి మద్దత్తుగా నిలబడి,నియంతృత్వ నిరంకుశ పాలనకు గద్దెదించాలని అన్నారు.గద్వాలలో కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ పార్టీకి భయం పుట్టుకుందని,కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు.కాంగ్రెస్ గెలుపు అడ్డుకోవడానికి బీఆర్ఎస్,బీజేపీలు ఏకమయ్యారని ఆరోపించారు. అయిదేండ్లలో గద్వాలలో ఏమి అభివృద్ధి చేశారో అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పలన్నారు.ఇప్పటికే కారుకు ఆల్రెడీ టైర్లలో గాలి పోయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని,ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యమన్నారు.ఈ రోజు ఎన్నికలు వచ్చేసరికి సిలిండర్ 400 ఇస్తామని చెప్పడం వారి బీఆర్ఎస్ ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శ నమని ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చడని విమర్శించారు.గద్వాల బడుగు బలహీన వర్గ ప్రజలారా మోసపోకండి.గోసపడకండి ఓటును అంగడి సరుకు చేయకండి.మన బావి తరాల భవిష్యత్ కోసం బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. బంగ్లాల బానిసత్వ సంకెళ్ల నుంచి బయటపడండి.పోరాడితే పోయేది బానిస సంకెళ్లు మాత్రమే అనిగళం ఎత్తాలని అన్నారు. గద్వాలలో మార్పుతో పాటు కుటుంబ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్,మధుసూధన్ బాబు, నల్లారెడ్డి, గోనుపాడు,శ్రీనివాస్‌గౌడ్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మాచర్ల ప్రకాష్, రామకృష్ణ,శ్రీను తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ



# బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజలకు గొప్పవరం

**గద్వాలను మరింత అభివృద్ధి చేసుకుందాం : బిఆర్ఎస్ పార్టీ గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గద్వాల ప్రతినిధి,నవంబర్2,ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని అడవిరావుల చెరువు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో వివరిస్తూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు.అడవిరావుల చెరువు గ్రామంలో సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....60 సంవత్సరాలలో సాధ్యం కానీ అభివృద్ధి 9 ఏళ్లలో సాధ్యమైనదని పేర్కొన్నారు..మేనిఫెస్టోలో ఆసరా పెన్షన్లు, రైతు బంధు డబ్బుల పెంపుతో పాటు మహిళల కోసం ప్రత్యేక స్కీమ్లు ప్రకటించారాని,అర్హులైన మహిళలకు నెలనెలా జీవన భృతి అందిస్తా మని,అలాగే పేత మహిళలకు రూ, 400కే గ్యాస్ సిలిండర్ అందిసా_మని హామీ ఇచ్చారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్య బీమా 15 లక్షల రూపాయలు వర్తిసాయి.. గద్వాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించిన బండ్ల క్రిష్ట మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలి పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్ రాములు, ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీవీరన్న, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గల్లీలో బెల్ట్‌షాప్

◆ డీడీలు కట్టిన యాదవులకు గొర్రెలను ఇవ్వలేదు

◆ కంకరలో ప్రచారం నిర్వహించిన బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 2 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం గ్రామాలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసిందని బంగారు తెలంగాణ కాదు లిక్కర్ తెలంగాణగా మారిందని బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఆరోపించారు. హన్వాడ మండలం టంకర గ్రామంలో బిజెపి కేంద్రమంత్రి భగవత్‌శుభ కుబ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వలేదని, డీడీలు కట్టించుకుని గొర్రెలను పంపిణీ చేయకుండా ఇక్కడ యాదవుల కుటుంబాలను మోసం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంట్లో అవ్వ, తాత ఇద్దరికి పెన్షన్ వస్తుందని ఇవ్వకపోతే పద్మావతి కాలనీలోని తన ఇంటికి రావాలని చెప్పారు. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు గత ప్రభుత్వాలు 75 గజాల భూమి ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని కూడా గుంజుకుందని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని చూస్తున్నాం అందులోని నాయకులు రోజుకో పార్టీ మారుతున్నారని భారతీయ జనతా పార్టీ కార్యకర్త మీ కోసం మీ కష్టసుఖాల కోసం పోరాడుతానని తనను ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర మంతి భగవత్ శుభ కుబ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని ప్రధాని నరేంద్రమోడీ మీపై నమ్మకంతో మీ ముందుకు పంపించాడని అతనికి మద్దతుగా నిలవాలని కోరారు. సిఎం కెసిఆర్ దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మోసం చేశాడని, నిరుద్యోగులను కూడా మోసం చేశాడని, అవినీతి అక్రమాల్లో తెలంగాణ ప్రభుత్వం ముందుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని, కిసాన్ సమ్మాన్‌నిధి, గర్భిణీలకు 6 వేల కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఇక్కడి మంత్రి మోసం చేస్తుందని మిథున్‌రెడ్డి మీకు అండగా ఉంటాడని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చింతకుంట తండా గ్రామస్తులు





**బాలానగర్,నవంబరు 02 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిల సహకారంతోనే గిరిజనులకు సమన్యాయం సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం అసెంబ్లీ కార్యదర్శి నరేందర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు బాలానగర్ జడ్పీటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. సుమారు 150 నుండి 200ల మంది వరకు టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.లక్ష్మారెడ్డి గెలుపుకు విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని రకాలుగా జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంట ఉంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంత కష్టపడినా తగిన గుర్తింపు లభించడం లేదని,ఆ పార్టీకి ప్రజల్లో కూడా ఆదరణ లభించడం లేదని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నామని నరేందర్ నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎ ఛైర్మన్ పట్లప్రభాకర్‌రెడ్డి,జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య,రాజాపూర్ జడ్పీటిసి మోహన్‌నాయక్, పార్టీ యువనేత చింపోడు అభిమన్యురెడ్డి, బాలానగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్‌నాయకులు లక్ష్మణ్ నాయక్, నాగేందర్‌నాయక్, మంజునాయక్, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివద్ధికి ఎంతో కృషి

● మండలంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అబ్రహం



చాగాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల నవంబర్2ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగారం,షాబాద్, ఉదండాపురం,పాతర్ల గ్రామాలలో గురువారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పర్యటించి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాలని అదేవిధంగా తాను అలంపూర్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తూ గ్రామాల అభివద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.అలంపూర్ టికెట్ తనకే వస్తుందని మంత్రి మీద తనకు నమ్మకముందని అదేవిధంగా ఈనెల 30వ తేదీన పోలింగ్ జరుగుతుందని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే అబ్రహం కోరారు. నాలుగు గ్రామాలలో ఎమ్మెల్యే అబ్రహంకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.కార్యక్రమంలో నాయకులు జయచంద్రారెడ్డి,తిరుపతి రెడ్డి, మధు నాయుడు, వెంకన్న, గుమ్మ గోవర్ధన్, తిరుమల్‌రెడ్డి, పరమేష్ గౌడ్, నడిపేన్న, సోలన్న, సుంకన్న, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఎంపిక పట్ల

## బిజెపి శ్రేణుల సంబరాలు

**అమరచింత,నవంబర్2,ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి బిజెపి పార్టీ అధిష్టానం ఎంపిక పట్ల గురువారం అమరచింత మునిసిపల్ కేంద్రంలోని బిజెపి శ్రేణులు బాణసందా,పేల్చి సంబరాలు మెరువరాజు,బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్,మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు చెప్పాలని వారు కార్యకర్తలను కోరారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని వారు తెలిపారు.మక్తల్ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మరాటి అశోక్ కుమార్,బిజెపి నాయకులు నరాల నారాయణ,దుబాయి వెంకటేశ్వర రెడ్డి, రఘురాం రెడ్డి,భరత్,పారుపల్లి సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 02 ప్రభాతవార్త:** జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలియజేశారు. గురువారం నారాయణపేట ఆర్డీఓకార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో నవంబరు 3 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుండడంతో నారాయణపేట ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న రిటర్నింగ్ ఆఫీస్ (ఆర్‌ఓ) కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించే సమయంలో 5మంది నాయకులనుఅనుమతిస్తారని సూచించారు. కార్యాలయంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లుపూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, తహసిల్దార్ రాణా ప్రతాప్ అధికారులు పాల్గొన్నారు.

## జననీరా'జనం'

- నిమ్మబావిగడ్డలో హారతులు పట్టిన మహిళలు
- మంచి చేసిన సర్కారునే మళ్లీ ఆశీర్వదించండి: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నిమ్మబావిగడ్డలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్2, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నిమ్మబావిగడ్డలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు మహిళలు హారతులు పట్టారు. తాగునీటి గోసను తీర్చిన సర్కారుకే మా మద్దతు అంటే ప్రతిజ్ఞ చేశారు. వార్డులో పర్యటిస్తూ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. పథకాలు, పెన్షన్, తాగునీళ్లు సక్రమంగా అందుతున్నాయా అని ప్రజలను ఆరా తీశారు. గత పదేండ్లలో గ్రామాలను అభివృద్ధి బాటలో పయనించేలా చేశామని, కాంగ్రెస్ హయాంలో కనీసం తాగడానికి కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెప్పారు. వ్యవసాయానికి కరెంట్ సరిపోక రైతులు నానా ఇబ్బందులు పడేవారిని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హయాంలో కరెంట్ గాని తాగు నీళ్లకు కాని కష్టాలు ఉన్నాయా ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు చెప్పి కర్ణాటకలో ప్రజలను మోసం చేసిందని ఇక్క కూడా గ్యారంటీలతో పేరుతో మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ప్రజలు సమయం చూసి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాక ముందు, వచ్చాక మార్పు ఎలా జరిగిందో ప్రజలు గమనించాలన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే పెన్షన్ 5వేలకు పెంచుతామని, రైతుబంధు ఎకరాకు రూ.8వేలు చేస్తామని, పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 అందజేస్తామన్నారు. మరింత సంక్షేమం కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ సీఎం అవ్వాలంటే కారు గుర్తుకు ఓటేయాలని, పథకాలన్నీ కొనసాగలాంటే కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన దమగ్నాపూర్ సర్పంచ్



**చిన్నచింతకుంట, నవంబరు02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామ సర్పంచ్ హనుమంతురెడ్డి గురువారం దమగ్నాపూర్‌లో దేవర కద్ర కాంగ్రెస్ అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన గతంలో బిఆర్ఎస్ పార్టీ నుండి దమగ్నాపూర్ గ్రామ సర్పంచ్ హనుమంతురెడ్డి గెలిచారు. ఈయనతో పాటు వార్డు సభ్యురాలు రామేశ్వరమ్మ, గ్రామ కో ఆప్షన్ యాదమ్మ, గ్రామ మాజీ యూత్ అధ్యక్షులు సమర సింహారెడ్డితో పాటు వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశన్నగారి నరసింహారెడ్డి, టిడిపి నుండి ఎ.రాజేశ్వర్‌రెడ్డి, చింతల రంజిత్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు.

## సమగ్రమైన సరసమైన షాపింగ్ మాల్..

- నేషనల్ మార్ట్ ఇండియా కా సూపర్ మార్ట్ ప్రారంభంలో ఫౌండర్ యష్ అగర్వాల్




**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్2, ప్రభాతవార్త:** భారతదేశంలోనే అతి పెద్ద నేషనల్ మార్ట్ ఇండియా కా సూపర్ మార్ట్ ఇప్పుడు మన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రారంభించామని, సమగ్రమైన సరసమైన ధరలకే అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచామని మార్ట్ వ్యవస్థాప కుడు యష్ అగర్వాల్ తెలిపారు. ఇక్కడి ప్రజల డిమాండ్, కోరికల మేరకు ఆఫర్లను రూపొందించామని, బ్రాండ్లపై ప్రధానంగా దృష్టి సారించామ న్నారు. విశాలమైన స్పేస్‌తో విశాలమైన పార్కింగ్‌తో స్టేషనరీ, కిరాణ, హోం అండ్ కిచెన్ అప్లియన్సెస్, కుక్ వేర్, పాదరక్షలు, పురుషులు, పిల్లలు, మహిళల కోసం దుస్తులు, ఇంకా అనేక రకాల వస్తువులు ఆఫర్ ధరలకే ఒకే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు శుక్రవారం ప్రారంభం కావడంతో వినియోగదారులు వందలాదిగా తరలివచ్చారు. స్థానిక జేజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద మార్ట్‌ను నిర్వాహకులు అందుబాటులో ధరలు ఉండేలా, అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభించేలా వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

## సీఐపై హత్యాయత్నం..

### - వివాహేతర సంబంధమే కారణమా..?

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్)లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఇఫ్తార్ అహ్మద్‌పై హత్యాయత్నం జరిగింది. వేరే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ కానిస్టేబుల్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. కత్తితో దాడి చేయడంతో సీఐకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు తరలించడంతో అక్కడ చికిత్స అందించారు. అయితే అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోదాకు తరలించారు. అయితే ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు. డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. అయితే ప్రధానంగా వివాహేతర సంబంధం కారణంగానే జరిగినట్లు సమాచారం. అయితే ఉదయం 6గంటల ప్రాంతంలో సీఐపై దాడి జరగడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు హుటాహుటిన దవాఖానకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. దుండగుడు కారులో వచ్చి హత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం అందింది. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దు

● అచ్చంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు



మాట్లాడుతున్న అచ్చంపేట బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు

**లింగాల, నవంబరు 02 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా, అచ్చంపేట గడ్డమీద గులాబీ ఎండా ఎగరడం ఖాయమని ఆపడం ఎవరి తరం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని అచ్చంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారం మొదటిరోజు లింగాల మండలం నుంచి ప్రారంభించి వ్యాపారస్తులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అచ్చంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ముఖ్యమంత్రి ఆశీస్సులతో అచ్చంపేట ప్రాంతం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను ప్రజలకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అన్ని రంగాలకు నిలయంగా అచ్చంపేట ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ రాకతో ప్రళయంగా భూకంపం ఉండే విధంగా సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. మా వినయం విధేయతనే మా గెలుపుకు దోహదపడుతుందని తెలిపారు. ఈసారి జరిగే ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలవబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మాకం తిరుపతయ్య, సింగిల్ విండో ఛైర్మన్ హన్మంతురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, కెటి తిరుపతయ్య, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, రానోజీ, మల్లేష్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల కమీషనింగ్,డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, నవంబర్2, ప్రభాతవార్త:** ఈవీఎంల కమీషనింగ్, డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషనులకు ఈవీఎంల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని ఈవీఎంల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల పై మాట్లాడుతూ 10 టేబుల్ ఏర్పాటు చేసి ప్రతి టిబుల్ కు నాలుగు కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏ ఏ పోలింగ్ స్టేషనులకు ఎన్ని ఈవీఎంలు పంపిణీ చేస్తున్నారో వాటి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆయా రూట్లో బస్సులకు తగు పార్కింగ్ ఏర్పాటు చేసి బస్సుల ద్వారా చేరవేసేలా సీరియల్ నంబర్ ప్రకారం చేయాలన్నారు. ఈవీఎంల పంపిణీ జాబితా తయారుచేసి ఎన్నికల అధికారి పంపాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అలంపూర్ తహసిల్దారు కార్యాలయంలో ఏర్పాటు ఆర్ ఒ కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లపై మాట్లాడారు.. అలంపూర్ నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికలకు గాను నిమినేషన్లు రేపటి నుండి ప్రారంభం అవుతున్నందున ఎన్నికల సిబ్బంది నామినేషన్ల స్వీకరించేందుకు పూర్తి ఏర్పట్లు చేసుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్న మూడు గంటల వరకు నిర్వహించే నిమినేషన్ దాఖల్లో ప్రతి అభ్యర్థి ఫారం ఏబి తప్పులు లేకుండా నమోదు చేసి అఫిడవిట్ తో సహా సమర్పించాలన్నారు. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల నుండి డిపాజిట్ నగదు స్వీకరించాలన్నారు. ప్రతి అభ్యర్థి చెక్ లిస్ట్ తనిఖీ చేసి ఏరోజుకారోజు నిమినేషన్ రిపోర్టరును ముందుగా ఆన్‌లైన్ ద్వారా చేసి ఆర్‌ఓ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా తెలపలన్నారు.. ఒకవేళ పోస్టల్ ద్వారా ఆన్లైన్ నామినేషన్ అందిన తేది మరియు టైం నమోదు చేయాలన్నారు. చెక్ లిస్ట్ ప్రాపర్ గా చూసి ఇవ్వాలన్నారు. నామినేషన్ లో ఆఫిడవిట్, ఎక్కడ కూడా ఖాళిగా ఉండకుండా పూర్తిగా చెక్ చేయాలనీ, బ్యాంక్ అకౌంట్ ముందే ఓపెన్ చేయాలనీ వారికీ తెలపలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, తహసిల్దారు మంజుల, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రి జనార్ధన్‌రెడ్డి హ్యాట్రిక్ ఖాయం



మాజీ మంత్రి నాగం ఎమ్మెల్యే మర్రిలను సన్మానిస్తున్న టిఆర్ఎస్ కార్యకర్తలు

**బిజినేపల్లి, నవంబరు 02 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ గడ్డపై మర్రి జనార్ధన్‌రెడ్డి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమైపోయిందని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డికి గురువారం నాగం మద్దతుదారులతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల తలరాతలు మారిపోయాయని అభివృద్ధి లక్ష్యంగా టిఆర్ఎస్ ముందుకు సాగుతుందని అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో మొదటినుంచి బిజినేపల్లి మండలానికి ప్రత్యేకత ఉందని గతంలో మాదిరిగానే ఈసారి భారీ మెజార్టీతో గులాబీ జెండాలు రెపరెపలాడడం ఖాయమని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ నాగం, మర్రిలు ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునాథన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడుమంగివిజయ్, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందాం..!



**ఇటిక్యాల, నవంబర్2, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని అలాగే ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆశీస్సులతో అల్లంపూర్ నియో జకవర్గం నుండి బి ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ బిడ్డ మీ ముందుకు వచ్చారని ఈ నెల నవంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపిచాలని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు గురువారం వడ్డేపల్లి మండలం కొంకల.రాజోలి మండలం తుమ్మిళ్ల, వెద్ద తాండ్రపాడు అదేవిధంగా చింతల క్యాంపు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం ముమ్మురంగా నిర్వహించారు. గ్రామాలలో ఎమ్మెల్సీ చల్లా వెంకటా రామిరెడిడ బలపరిచిన అధికార పార్టీ తరపున విజయుడు కావడంతో ప్రజలు సంతోషంగా మద్దతు పలికారు. అనంతరం అభ్యర్థి విజయుడు గ్రామంలో తిరు గుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. మరోసారి మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ను అధికారంలోకి తీసుకురావాలని అల్లంపూర్ లో నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార పర్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అశ్వద్ధామరెడ్డి ఎంపిక పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్2, ప్రభాతవార్త :** నవంబర్ 30న జరగబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల్ల పోటీ చేసి అభ్యర్థుల మూడవ జాబితాలో వనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర కార్యవర్త సభ్యులు ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు అశ్వద్ధామ రెడ్డి కి ప్రకటించడం పట్ల వనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌరస్తాలో వాన సంచాలు కాల్చుతూ మిఠాయిలు పంచుకొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ఒక చిరు ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆశ్వద్ధామ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ఎంయు నాయకుడిగా ఆర్టీసీ జెసి చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తూ మలిదశ తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులుగా సకలజనుల సమ్మె లో ఆర్టీసీ కార్మికులను ఉద్యమం వైపు నడినించిన కార్మిక నాయకుడినితెలంగాణ ఏర్పాటు తర్వాత ఆర్టీసీ ఉద్యోగుల ఆర్టీసీ కార్మికుల నిధులు వారి జీతాల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎదురోడ్డు 45 రోజులపాటు ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మెలో కీలక భూమిక పోషించిన నేత అని వనపర్తి నియోజకవర్గంలో సాధారణ ఉద్యోగ ప్రారంభించి రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి నేడు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా వనపర్తి అసెంబ్లీలో పోటీ చేస్తున్న సత్తామరెడ్డిని కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో వనపర్తి అసెంబ్లీలో గెలిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏ సీతారాములు రామన్న వెంకటేశ్వర రెడ్డి బాశెట్టి శ్రీను పెద్దిరాజు సూగురు రాములు కదిరే మధు మధుసూధన్ రెడ్డి దాసరాజు ప్రవీణ్ ఈశ్వర్ గౌడ్ దేవే దేవేందర్ గోపీనాథ్ యాదవ్ అరుణ్ రాఘవేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో మంత్రి సతీమణి, కుమార్తె



**అడ్డాకుల, నవంబరు02 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని వనపర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి కుమార్తె తేజస్విని గ్రామ ప్రజలను కోరారు. అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకంతో మంత్రి నిరంజన్‌రెడ్డి అనుక్షణం తీరిక లేకుండా నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించారని ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుని ప్రజలు విస్మరించారని అందుకు నిదర్శనం 2018 ఎన్నికల్లో వనపర్తి చరిత్రలో అత్యధిక మెజార్టీని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎంత మెజార్టీ ఇచ్చారో అంతే వేగంగా వనపర్తి అభివృద్ధిని చేసి చూపించాడని మరొకసారి రైతుల పక్షాన నిలబడే మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు మధులత, జ్యోతి, కొమ్ములక్ష్మి, సాయిలీల, అనురాధ, నాయకులు మోహన్‌యాదవ్, సూర్యవంశం గిరి, శివ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

● బిఆర్ఎస్‌లోకి నిరంతరంగా చేరికలు
● కారెక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 02 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు వరుసగా హస్తం పార్టీని వీడి కారెక్కుతున్నారు. అందులో భాగంగా గురువారం జడ్చర్ల మండలం చౌటగడ్డతండా నుండి గ్రామ యూత్ ప్రెసిడెంట్ రమేష్‌నాయక్, భరత్, సాగర్ సహా 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా నవాబ్‌పేట మండలంలో మెట్టుగడ్డతండా నుండి 40 మంది బిఆర్ఎస్‌లో చేరారు. బాలానగర్ మండలం చింతకుంట తండాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవిందర్, వార్డు సభ్యులు రాజేశ్వరి, శ్రీనివాస్, రమేష్ సహా 100 మంది నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా చేరిన వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మా పూర్తి మద్దతునిస్తే కారు గుర్తుకు ఓటువేసి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చిన మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.

## మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు2 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడ ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నందున తెలంగాణ చౌరస్తా నుండి కలెక్టర్ బంగ్లావైపు వెళ్లే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా తెలంగాణ చౌరస్తా నుండి కలెక్టర్ బంగ్లా వైపు వెళ్లే ట్రాఫిక్‌ను నవోదయ ఆసుపత్రి, ఎంబిసి చర్చి, పాత బస్టాండ్ మీదుగా, అలాగే తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ యార్డు మీదుగా మళ్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు ఈ ట్రాఫిక్ నిబంధనలుఅమలులోఉంటాయని ఆయనతెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్లు స్వీకరించే రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలో ఎవరిని అనుమ తించడం జరగదని అలాగే144వ సెక్షన్అమలులోఉంటుందని, ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్‌ను మళ్ళిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందువల్ల మహబూబ్‌నగర్ పట్టణ ప్రజలు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచు కుని 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మలేరియా నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**లింగాల, నవంబరు 02 ప్రభాతవార్త:** మలేరియా నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా అధికారి అశోక్ ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపెంట గ్రామంలో దోమల నివారణకు పరిమితమిన్ మందును ఇండ్లలో పిచికారి చేశారు. కొంతమంది చెంచు కుటుంబాలకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

